



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

శుక్రవారం 05 జూన్ 2026

4 పేజీలు





# ఆరోగ్యం - ఆధ్యాత్మికతకు యోగ వారధి

- యోగతో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మవిశ్వాసం సాధ్యం : టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర
- జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు




తిరుమల,జూన్ 07,మనం న్యూస్:యోగ సాధన ద్వారా వ్యక్తి జీవితంలో సమతుల్యత, ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21) సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమాన్ని ఆదివారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, జూన్ 7 నుంచి 21 వరకు టీటీడీ ఉద్యోగులందరూ క్రమం తప్పకుండా యోగ సాధనలో పాల్గొనాలని సూచించారు. యోగాభ్యాసం వల్ల ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం ఉంటుందన్నారు. ప్రారంభంలో యోగ కొంత కష్టంగా అనిపించినప్పటికీ, నిరంతర సాధన ద్వారా శరీరం, మనస్సుపై సంపూర్ణ నియంత్రణ సాధించవచ్చని చెప్పారు. యోగతో శారీరక దృఢత్వం, మానసిక వికాసం, అంతర్గత చైతన్యం పెంపొందుతాయని వివరించారు.మానసిక ఒత్తిడికి యోగానే ఉత్తమ పరిష్కారం : అడిషనల్ ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరినేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి యోగ సాధన అత్యంత అవసరమని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్. వెంకయ్య చౌదరి అన్నారు. యోగ ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. భయం, ఆందోళన, ఉద్వేగాల వంటి ప్రతికూల భావోద్వేగాలను అధిగమించి మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు యోగ ఒక అద్భుతమైన సాధనమని పేర్కొన్నారు. స్వామి వివేకానందుడు, గౌతమ బుద్ధుడు వంటి మహనీయులు సైతం యోగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తు చేశారు.

ఆధ్యాత్మికతకు యోగ వారధి :జేఈవో డా. ఎ. శరత్

యోగ అనేది కేవలం ఆరోగ్య సాధన మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక వికాసానికి మార్గదర్శకమని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అన్నారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు జూన్ 20 వరకు యోగా ప్రామాణిక విధానాల ప్రకారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఉద్యోగి ప్రతిరోజూ ఉదయం జరిగే యోగాభ్యాసంలో పాల్గొనాలని కోరారు. యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 18, 19, 20 తేదీలలో ఉద్యోగులకు యోగ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జూన్ 21న టీటీడీ పరిపాలనా భవనంలోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అంతకుముందు టీటీడీ పరిపాలనా భవనం, ఎస్వీ ఆయుర్వేద కళాశాల, స్విమ్స్, బర్డ్, శ్వేత భవనం, ఎస్వీ సంగీత కళాశాల, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం తదితర కేంద్రాలలో ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది గంటపాటు యోగాసనాలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా మహతి కళాక్షేత్రానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు.మహతి కళాక్షేత్రంలో ఎస్వీబీసీ రూపొందించిన యోగాపై ప్రత్యేక ఆడియో–విజువల్ ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం యోగా మాస్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, వివిధ యోగాసనాల ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.టిటిడి ఆలయాల్లోని వివిధ ప్రాంతాల్లో టిటిడి ఆరోగ్యానంద ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీడబ్ల్యూ కళాశాల తెలుగు విభాగాధిపతి డా. కృష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, టీటీడీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, హెచ్‌డీపీపీ ఇన్‌చార్జ్ కార్యదర్శి డా. మేడసాని మోహన్, డిప్యూటీ ఈవోలు ఆనందరాజు, గోవిందరాజన్,శివప్రసాద్, సెల్వం, సీఎంవో శ్రీమతి కుసుమకుమారి, వీజీవో గిరిధర్, ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, శ్రీవారి సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## యోగ తో సంపూర్ణ ఆరోగ్యం

సోమల జూన్ 07 మనం న్యూస్:యోగాతో సంపూర్ణ ఆరోగ్యం హలో పొందవచ్చని ఆదివారం పలువురు వక్తలు పేర్కొన్నారు. యోగ వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మదనపల్లి అన్నమయ్య జిల్లా నుండి విశిష్ట యోగ వారి అధ్వర్యంలో యోగా కార్యక్రమం సోమల మండలంలోని పవిత్ర దుర్గం కొండలలో జరిగింది. ఈ సందర్భంగా దుర్గం కొండ నందు యోగా కార్యక్రమం మరియు ట్రక్కింగ్ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ ముద్రలపై శిక్షణ ఇచ్చారు. ఈ ముద్రలు వేయడం వలన ఆరోగ్య ఫలితాలు ఏ మేరకు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట యోగ గురూజీ పాల్ బ్రహ్మ కుమార్ మదనపల్లి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పొన్నగంటి ఓం ప్రకాష్ డిఎల్పి గిరిధర్ శీను సోమల సురేష్ కందూరు చింత్తలూరు సురేష్ బాబు నాగభూషణం పెద్ద ఉప్పరపల్లి పోలేపల్లి రంగయ్య శెట్టి ల ఆధ్వర్యంలో పాల్గొని యోగా యొక్క విశిష్టతలన్నీ తెలుసుకున్నారు.



## చెరువును కబళించిన కాలుష్యం



తిరుపతి సమీపంలోని మిట్ట గాంధీపురం వద్ద ఉన్న అన్నాచెరువు కాలుష్యం కోరల్లో చిక్కుకుంది.. చెరువువిస్తీర్ణం లో సగాబాగానికి ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు, ఇతర వ్యర్థాలతో నిండిపోయింది..తిరుపతి చుట్టుపక్కల మిగిలి ఉన్న అతికొద్ది చెరువుల్లో అన్నాచెరువు ఒకటి. ఇకనైనా పాలకులు ఈ చెరువుపై దృష్టి పెట్టి సంరక్షణ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉంది. –ఫొటో:కె.గిరిబాబు మనం న్యూస్, తిరుపతి

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం



తిరుమల, జూన్ 07,మనం న్యూస్:వైజాగ్ కు చెందిన ఎంకే బిల్డర్స్ ఎండీ రామకృష్ణ ఆదివారం ఉదయం టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు..

## టీటీడీకి రూ.11.11 లక్షలు విరాళం



తిరుమల, జూన్ 07,ఆంధ్ర మనం: బెంగుళూరుకు చెందిన నిర్మాణ సంస్థ సముద్ర గ్రూప్ డైరెక్టర్ నవీన్ కుమార్ అనే భక్తుడు ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.11,11,111 లక్షలు విరాళంగా అందించారు.టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి తిరుమలలోని అదనపు ఈవో ఛాంబర్ లో విరాళం డీడీని దాత అందజేశారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు నాగారం మురళీ పాల్గొన్నా

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి

# పలాలనుప్రజల్లోకి తీసికెళ్ళండి: నరసింహ యాదవ్



తిరుపతి ప్రెస్ క్లబ్ జూన్ 7 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మూడు ప్రతిష్టాత్మక బహిరంగ సభలను నిర్వహించాలని కూటమి సమన్వయ కమిటీ నిర్ణయించింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్,ఇతర కూటమి నాయకులు పాల్గొంటారని తిరుపతి ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ తెలిపారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూతిరుపతి బహిరంగ సభ ఈనెల 9న జరుగుతోందని ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం పేదలు, వెనుకబడిన వర్గాల కోసం అందించిన వివిధ సంక్షేమ పథకాలు, లబ్ధిని ఈ సభ ద్వారా ప్రజలకు వివరించనున్నారని తెలిపారు .

ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో సంక్షేమ రంగానికిఅ త్యంతప్రాధాన్యతనిచ్చింది. "సూపర్ సిక్స్" హామీలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా పలు విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లుకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసిన మొదటి సంతకం పింఛన్ల పెంపుపైనే అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు మరియు ఇతర లబ్ధిదారులకు కొండంత అండ లభించిందని తెలిపారు .గత రెండేళ్లలో ప్రభుత్వం దాదాపు రూ. 65,887 కోట్లను కేవలం పింఛన్ల రూపంలోనే సుమారు 62.34 లక్షల మంది లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేసింది.పాఠశాలలకు వెళ్లే పిల్లల తల్లులను ఆర్థికంగా ఆదుకునేందుకు బడి మానేసే పిల్లల సంఖ్య తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు .

రైతులకు పెట్టుబడి సాయం అందించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వ 'పీఎం కిసాన్'నిధులతో కలుపుకుని, అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని పెట్టుబడి సాయంగా అందిస్తున్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన,ఉచిత ప్రయాణం కోసం ఈ రెండు పథకాలను రూపకల్పన చేశాము. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము.సొంత ఆటో, క్యాబ్, టాక్సీ కలిగిన డ్రైవర్లకు ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఖర్చుల కోసం ఏడాదికి రూ. 15,000 అందిస్తున్నారు.వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు, రూ. 240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లను సబ్సిడీపై పంపిణీ చేస్తున్నాము.

మహిళల కూతుళ్ల పెళ్లిళ్ల కోసం రూ. 10,000 నుండి రూ. 1 లక్ష వరకు సులభ వాయిదాల రుణ సౌకర్యాన్ని తక్కువ వడ్డీకే కల్పిస్తున్నామని నరసింహ యాదవ్ తెలియజేసారు .

# మామిడి రైతులకు

# గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమం తప్పదు

- రైతు నేత యారాశి చంద్రశేఖర్ రెడ్డి



చంద్రగిరి జూన్7 మనం న్యూస్: మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమం తప్పదని రైతు నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఆదివారం చంద్రగిరి లో మామిడికాయల గిట్టుబాటు ధరలను కల్పించాలంటూ మామిడి రైతులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు నేత యారాశి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా దగా చేస్తోందని ఆరోపించారు.ప్రభుత్వం ఒక ధర ప్రకటిస్తే, క్షేత్రస్థాయిలో మరో ధరను నిర్ణయించి రైతులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ సైతం తోతాపురి కిలో రూ.7లకు కొనుగోలు చేయాలని ఆదేశించారన్నారు.మండీల వరకు వస్తే దామలచెరువులో కిలో రూ.5, చంద్రగిరిలో కిలో రూ.4లు మాత్రమే రైతులకు అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోటలో కాయల కోత, వాటి రవాణా ఖర్చులు, కూలీల ఖర్చులు కలుపుకుంటే రైతులకు ఏ దశలోనూ లాభాలు వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. మామిడి తోటల లెక్కల్లోనూ ఉద్యానశాఖ అధికారులు నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన అన్నారు.దశలవారీగా మామిడి కాయలు కోస్తున్నట్లు కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని, అకాల వర్షం, గాలివాన కారణంగా కాయలు నేలరాలి ఒకేసారి వాటిని మండీలకు తరలించే పరిస్థితి వస్తోందన్నారు. వీటన్నింటిని కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లకుండా కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వహించడం రైతులకు శాపంగా మారుతోందన్నారు. గత ఏడాది కూడా మామిడి దిగుబడి వచ్చినా మద్దతు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన గుర్తు చేశారు.ఈ ఏడాది కలెక్టర్ చొరవ తీసుకున్నప్పటికీ సిండికేట్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మామిడి రైతులను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మామిడి గిట్టుబాటు ధరలపై మరోసారి కలెక్టర్‌ను కలవనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి మామిడి రైతులకు న్యాయం జరగకపోతే రోడ్డెక్కి నిరసనకు దిగుతామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మామిడి రైతులు పుల్లారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కిషోర్, మురుగయ్య, పరమేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నాగిరెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడూ చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- చిత్తూరు జూన్ 7 మనం న్యూస్:
- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జూన్ నెల 8 వ తేదీన సోమవారం, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 9 .30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపా.

ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు

## భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ



## శ్రీ సత్యమ్మ తల్లికి ఐదున్నర అడుగుల త్రిశూలంవితరణ

● రమణయ్య రెడ్డమ్మ దంపతులు.

పీలేరు జూన్ 7 మనం న్యూస్: పీలేరు నియోజకవర్గం గండబోయినపల్లి కోటలో శ్రీ సత్యమ్మ ఆలయానికి ఆదివారం యర్తవాండ్ల పల్లికి చెందిన రమణయ్య రెడ్డమ్మ దంపతులు అమ్మ వారికి ప్రత్యేక అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి5 1/2అడుగులు త్రిశూలం వితరణ కావించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం. మా మొక్కు మేరకు త్రిశూలం ఆలయకమిటీ అధ్యక్షులుపులి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి చక్రపాణి, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి,సభ్యులు రమేష్, అమర్నాథ్ రెడ్డి, డీలర్ సత్యనారాయణ రెడ్డి సుధాకర్ రెడ్డి సమక్షంలో త్రిశూలంబహుకరించారు.ఈ కార్యక్రమంలో ఆనందరెడ్డి,శేఖర్ పూజారి ఉత్తన్న స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

● కడపిడి వికాస్ మర్మత్



కుప్పం జూన్7 మనం న్యూస్: కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో 8వతేది సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకుకడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ ఐ ఏ ఎస్ గారి ఆధ్వర్యంలో (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై నేరుగా వినతులు కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్ ఐఏఎస్ వారికి సమర్పించవచ్చు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌహతి సుబ్బారెడ్డి



పూతలపట్టు జూన్ 7 మనం న్యూస్:వివాహ ముహూర్తానికి హాజరై కొత్త దంపతులను పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి వారిని ఆశీర్వదించారు పూత లపట్టు పంచాయితీ, అమ్మేపల్లి గ్రామానికి బి. రాజేశ్వరి బి. నరేందర్ రెడ్డిల హారిక తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, గాజులమండ్యం గ్రామానికి చెందిన . కుమారి కె. శేఖర్ రెడ్డిల కుమారుడు నవీన్ రెడ్డి ఆదివారం తిరుచానూరులోని కె.ఎస్.ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా వివాహం జరిగింది ముహూర్తానికి హాజరైన పూతలపట్టు సుబ్బారెడ్డి సతీమణి వైఎస్సార్సీపీ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి తనయుడు పూతలపట్టు గుణేశ్వర్ రెడ్డి పి ఎస్ ఆర్ అభిమానులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## మెగా ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం విజయవంతం



కుప్పం జూన్7 మనం న్యూస్:కుప్పం పట్టణం మరియు ఇతర ప్రాంతాల్లో సంతానం లేక ఇబ్బంది పడుతున్న ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యం తో బి ఆర్ డి ఆసుపత్రి చైర్మన్ డా. సురేష్ బాబు బెంగళూరు లోని నోవా పెర్టిలైటీ సెంటర్ సహకారం తో ఆదివారం బి ఆర్ డి ఆసుపత్రి లో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని డా. బి ఆర్ సురేష్ బాబు మీడియా సమావేశం లో తెలిపారు.ఈ వైద్య శిబిరంలో నోవా పెర్టిలైటీ సెంటర్ నుండి డా. లావణ్య కుప్పం బి ఆర్ డి ఆసుపత్రి నుండి డా. హరిత మండవ పాల్గొన్నారని, ఈ వైద్య శిబిరం నకు 82 మంది కి పైగా వచ్చారని, ఐ వి ఎఫ్ ట్రీట్మెంట్ కోసం 18 మందిని ఎంపిక చేసారని తెలిపారు.మన బి ఆర్ డి మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి లో ప్రతి నెల రెండవ ఆదివారం నిర్వహించే సంతాన వైద్య శిబిరం ద్వారా ట్రీట్మెంట్ చేసుకొన్న దంపతులకుఐవి ఎఫ్ &ఐయుఐ ప్యాకేజీ నందు గొప్ప డిస్కౌంట్ సౌకర్యం కలదు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

● రేపు జరిగే రాస్తారోకోను విజయవంతం చేయండి

● వామపక్ష నాయకుల పిలుపు



శ్రీకాళహస్తి జూన్ 7 మనం న్యూస్ :శ్రీకాళహస్తి పట్టణంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జూన్ 9న నిర్వహించనున్న రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, సిఎన్జి ధరలను పదేపదే పెంచుతూ సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపుతోందన్నారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా అమాంతం పెరిగి పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందన్నారు.ప్రజల ఆదాయం పెరగకపోయినా, ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయని, దీంతో కార్మికులు, రైతులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ, ప్రజలపై పన్నుల భారం మోపడం అన్యాయమన్నారు.పెట్రోల్, డీజిల్పై విధిస్తున్న అధిక ఎక్సైజ్ సుంకాలను తగ్గించి, వంట గ్యాస్ సిలిండర్ ధరను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించనున్న భారీ రాస్తారోకో కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి మించల శివకుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మని, గురవయ్య, రాధమ్మ, అన్వర్ భాష, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ వి జూ పార్క్ నందు సుమారు 2500 వేల మందితో

# పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం నిర్వహణ

● ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు యువత, మహిళలు, విద్యార్థులు

● ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలోయోగ ఒక సాధనం కావాలి : జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు



తిరుపతి, జూన్ 07,మనం న్యూస్ : యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనం కావాలి అని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్ వి జూపార్క్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమము లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డి ఆర్ఓ నరసింహులు, హ్యాండ్ క్రాఫ్ట్ ఛైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి పరసారత్నం, ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం, బిజెపి అధికారి ప్రతినిధి జల్లి మధుసూదన్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, నోడల్ అధికారులు తదితరులు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల్సిన నిత్య సాధనం అన్నారు. గౌ. ముఖ్యమంత్రి గారి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర–2026 కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అని తెలిపారు. జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు అన్ని సచివాలయాలు, మండలాలు, డివిజన్లు మరియు జిల్లా స్థాయిలలో విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ గారి సూచనల మేరకు జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కూడా ప్రత్యేక యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జూన్ 7 న ఎస్ వి జూ పార్క్ నందు ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 12 న చారిత్రాత్మకమైన చంద్రగిరి కోట నందు మరో ప్రత్యేక యోగా ఆంధ్ర కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామ, సచివాలయ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లాలో సుమారు 200 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యోగా గురువులు మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రమంతట పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీవారి చెంత ఈరోజు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మీ అందరి ఆరోగ్యమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయి తమ ఆరోగ్యం పైన శ్రద్ధ పెట్టి యోగాను దినచర్యగా తీసుకోవాలని అన్నారు. ఎ పి హ్యాండ్ క్రాఫ్ట్ ఛైర్మెన్ మాట్లాడుతూ.. ఆరోగ్యానికి మూలస్తంభం యోగ అని ప్రతి ఒక్కరూ తమ దైనందిత జీవితంలో భాగంగా చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జూన్ 7 తేదీ నుంచి 21 ఒకటవ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. యోగ శారీరక, మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని సమతుల్యం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సాధనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గురువు చెప్పిన విధంగా ఆసనాలను ఆసక్తిగా వింటూ ప్రజలు, అధికారులు, యువత మహిళలు ఆసనాలు వేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, పర్యాటక శాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ప్రజలు, జిల్లా అధికారులు, విద్యార్థులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఒక మామిడి రైతుల కథ చెబుతా వినండి

● మామిడికి గిట్టుబాటు ధర నష్టమని తెలిసిన తోటకెళుతున్న రైతుకు సెల్యూట్--!

● మామిడి రైతుల కన్నీటి గాధ---!






పూతలపట్టు జూన్ 7 మనం న్యూస్ :ఒక మామిడి రైతుల కథ చెబుతా వినండి మామిడి గిట్టుబాటు ధర నష్టమని తెలిసిన మామిడి తోటకు వెళుతున్న రైతులకు సెల్యూట్ ఇది మామిడి రైతుల కన్నీటి గాథ ఏడాది పొడవునా మామిడి తోటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వానలు రావాలని దేవున్ని ప్రార్థిస్తాడు రైతు పురుగులు రాకూడదని మామిడి చెట్లుకు పూతదశలో మందులు కొడుతూ అప్పు చేసి ఎరువులు వేస్తున్న రైతులు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు చివరికి పంట చేతికి వచ్చింది అని సమయానికి మార్కెట్లో మామిడికాయల ధర కేవలం ఐదు రూపాయలు పలకడంతో రైతులు గుండె పగులుతుంది మామిడి పండించిన రైతు పక్వానికి వచ్చిన మామిడికాయలను కోసి ఒక ట్రాక్టర్ ట్రక్కునిండా మామిడి కాయలు అమ్మితే సుమారు 20 వేల రూపాయలు వస్తుంది అందులో కూలీల ఖర్చు 4 వేలు రూపాయలు ట్రాక్టర్ బాడుగ దూరాన్ని బట్టి నాలుగు వేల రూపాయలు రైతుకి చివరికి చేతికి వచ్చేది కేవలం 12 వేల రూపాయలు మాత్రమే అందులో అప్పులు తీర్చగా వడ్డీ డబ్బులు కట్టగా ఇంటిని నడుపుతూ ఇలా గట్టుబాటు ధరలు లేకపోవడంతో కొంతమంది రైతులు మామిడి చెట్లను కొట్టివేస్తున్నారు అన్ని వస్తువులకు గేట్లు పెరుగుతున్నాయా గాని రైతు పండించిన పంటకు ఏమాత్రంగిట్టుబాటు ధరపేరగలేక పోవడంతో నష్టం పోతున్నారు రైతులు ఒకపక్క నష్టమని తెలిసిన మళ్లీ మామిడి తోటలోకి మామిడి తోటకు వెళుతున్న అలాంటి రైతులకు సెల్యూట్ ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంటకు అమ్ముకోలేక గిట్ట బాటు ధర లేకరోడ్డు పక్కనే తన చేతులార మామిడికాయలను పడవేసి వెళ్ళిపోతున్నాడు ఆవేదన మాటల్లో చెప్పలేనిది రైతులు రాత్రనక పగలనకా పూరకనక పుట్టనక ముళ్ళనక నిద్రలేక ఆరుగాలం కష్టపడి సంవత్సరం వరకు మామిడి పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్లో కేజీ ధర ఐదు రూపాయలు పలకడంతో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు ది నికి తోడు మామిడి గుజ్జుపరిశ్రమలు సిండికేట్ అవ్వడమే ప్రధాన కారణం ఇది ఎలా ఉండగా రాష్ట్రం మొత్తం మీద ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే మామిడి గుజ్జు పరిశ్రమలు అధికంగా ఉన్నాయి ఒక్క పూతల పట్టు లోనే సుమారు 6 బుజ్జి పరిశ్రమలు మామిడి మార్కెటింగ్ యార్10 మామిడి మండిలు ఉన్నాయి చిత్తూరు బంగారు పాల్యం తవణంపల్లి యాదమరి చిత్తూర్ రూరల్ జీడీ నెల్లూరు కార్వేటినగరం మండలాల్లో మామిడి పరిశ్రమలో అధికంగా ఉన్నాయి దానికి తోడు మామిడి మార్కెట్లో పూతలపట్టు పెనుమూరు బంగారుపాలెం ఇలా చాలానే ఉన్నాయి కానీ రైతులకు మాత్రం గిట్టబాటు ఇవ్వడంలో అలసత్యం వహిస్తున్నారు ముందస్తు పంటగా నూజివీడు మామిడి కాయలు పక్వానికి రావడంతో అక్కడనుండి చిత్తూరు జిల్లాకు వచ్చే పరిశ్రమలకు మొదటగా మామిడికాయలు వస్తోంది రెండో దశలో చిత్తూరు జిల్లా ప్రాంతాల నుంచి ఆలస్యంగా రావడంతో మామిడికాయలు ధరలు లేదనిరైతులను వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు మామిడి మండిలో నుంచి అధిక సంఖ్యలో ఇతర రాష్ట్రాలకు వేల టన్నులు ఎగుమతి అవుతూ ఉంది ఆయన ఉన్నచోట కదలకుండా ఫ్యాన్ల కింద కూర్చొని చొక్కా పాంట్ నలగకుండా బ్రోకర్లు వ్యాపారస్తూ లక్షల సంపాదించుకుంటున్నారు తప్ప ఎండకు ఎండతు వానకు తడుస్తూ చలికి వణుకుతూ కష్టపడి పండించిన రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదు గత సంవత్సరం మామిడి రైతులు ఫ్యాక్టరీలకు మామిడికాయలు తోలిన బిల్లులు కూడా ఇంతవరకు అక్రమంగా డబ్బులు చెల్లించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతుల బాధ పడాలంటే ప్రభుత్వం రైతుల కోసం పరిశ్రమల వారితో మాట్లాడే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మామిడి రైతులు ఎదురుచూస్తున్నారు

# ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలి

● యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పొందవచ్చును

● జాయింట్ కలెక్టర్ ఏ . రాజేంద్రన్

● నిత్యజీవితంలో యోగా భాగం కావాలి

● ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు,జూన్ 07 : యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ ఏ . రాజేంద్రన్ పేర్కొన్నారు.జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం చిత్తూరులో యోగాంధ్ర సన్నహాక ర్యాలీ అంతర్జాతీయ యోగా దినోత్సవం ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం చిత్తూరు నగర పాలక సంస్థ నుండి గాంధీ సర్కిల్ వరకు నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జెండా ఊపి ప్రారంభించారు. నగరపాలక సంస్థ నుండి రైల్వే వంతెన మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ సర్కిల్ వద్ద యోగాంధ్ర ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రానున్న 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా గ్రామ/ వార్డు సచివాలయం పరిధిలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనీలను గుర్తించడం జరిగిందని, వీరి ద్వారా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామ/ వార్డు సచివాలయం పరిధిలోనూ యోగా ట్రైనర్ల ద్వారా స్థానిక ప్రజలకు యోగా పై శిక్షణ ఇస్తామన్నారు. ఈనెల 9న వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కాణిపాకం, పులిగుండు వద్ద థీమాటిక్ యోగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. *ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. యోగా ప్రతి ఒక్కరు.. ప్రతిరోజు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు యోగా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం ద్వారా "ఆరోగ్య చిత్తూరు యోగా చిత్తూరు"గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఏడుపదుల వయసులోనూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా నే కారణమన్నారు. కార్యక్రమంలో డీఎఫ్వో సుబ్బరాజు, నాన్ కేడర్ ఎస్పీ ఎస్.ఆర్ రాజశేఖర్ రాజు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డీఎం హెచ్ఓ నాగ శశి భూషణ్ రెడ్డి, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఎంహెచ్వో డా.లోకేష్, మాజీ మేయర్ అముద, రాజేష్ కుమార్ రెడ్డి, అట్లూరి శ్రీనివాసులు, నరేష్, నగరపాలక అధికారులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలోప్రథమ స్థానం సాధించిన 10వక్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్

● 6వ యూనిట్ స్థాయిలో ద్వితీయ స్థానంసాధించిన ఆర్.ఆర్. రవి




కుప్పం జూన్7 మనం న్యూస్:విజయవాడలో నిర్వహించిన కుప్పం నియోజకవర్గ సమన్వయ క్లస్టర్-యూనిట్ సమావేశంలో, కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన 10వ క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీ సోమశేఖర్ గారికి, అలాగే 6వ యూనిట్ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన ఆర్.ఆర్. రవి గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు.ఈ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, అధ్యక్షులు మరియు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు ధన్యవాదాలు. తెలిపారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి




*ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 8వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కొల్హాపురమ్మకు మొక్కుబడులు



పీలేరు జూన్ 7 మనం న్యూస్: తిరుపతి జాతీయ రహదారి గర్ల్స్ గురుకుల పాఠశాల సమీపంలో ఉన్న ఆలయానికి బండ్లవంక కోటపల్లి,సాయిరాం వీధి అంబేద్కర్ నగర్ చెందిన భక్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో కొల్హాపురమ్మ మొక్కుబడులను చెల్లించుకున్నారు. మహిళా భక్తురాలు దియ బోనాలు మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మా కుల దేవత అయిన కొల్హాపురమ్మ కు మొక్కుబడులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కులస్తులు అందరూ ఐకమత్యంగా చందాలు వేసుకొని ఆలయాన్ని నిర్మించాలని సంకల్పించామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూజారి మునిస్వామి ఎర్రయ్య గోవిందు రమేష్ బాబు గుణ కుమార్, లావణ్య సులోచన లక్ష్మమ్మ జ్యోతి సుగుణమ్మ నందిని గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి




తిరుపతి, జూన్ 7: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 8వ తేదీన ఉదయం 10:00 గం||ల నుంచి మధ్యాహ్నం 12:30 గం||ల వరకు 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమాన్ని ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ**

డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం||ల వరకు 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 9440817449, కడప: 08562242457, కర్నూలు: 7382614308, నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350

## ఎస్సీ సాధనకై రజకులు అందరూ సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని:ఎమ్మెల్యే జగన్మోహన్




చిత్తూరు జూన్ 7 మనం న్యూస్:చిత్తూరు నగరంలోని మురకంబట్టులోని ఓ కళ్యాణ మండపం నందు రాష్ట్ర రజక సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘాల నాయకులు వినతి చేశారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ రజకులను ఎస్సీలు జాబితాలో చేర్చేందుకు తమ ముందు ప్రయత్నంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రజక సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ తెలుగుదేశం నాయకులు లోకేష్ దృష్టికి తీసుకెళ్లి రజకులను ఎస్సీలు జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం రాష్ట్ర నాయకులు షన్ముగం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. బీసీ కులాలలోని ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం నాయి బ్రాహ్మణ లకు దేవాదాయ శాఖలో పాలకవర్గాలలో బోర్డు మెంబర్లు గాను, చేనేత వృత్తి సంబంధించిన వారికి విద్యుత్తు రాయితీలు, సబ్సిడీలు వడ్డెరలకు క్వారీలలో రిజర్వేషన్లు ,గీత కార్మికులకు మద్యం షాపులు బార్లలో రిజర్వేషన్ కల్పించారన్నారు.రాష్ట్ర జనాభాలో ఆరు శాతం ఉన్న రజకులను మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని వాపోయారు , ఏలూరు నాడు జిల్లా దాచేపల్లి లో రెండు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది అన్నారు , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ సమస్యను పరిష్కరించాలని,ఎస్సీ జాబితాలో చేర్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు,రాజమండ్రి నారాయణ, నాగమల్లేశ్వరరావు ,వెంకటేష్ , అక్కినపల్లి లక్ష్మయ్య, కాకినాడ రామారావు, సాంబశివరావు బాలయ్య, శైలజ ,రమాదేవి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ సంజీవిని సర్వైకల్ ఉచితక్యాన్సర్ వైద్య శిబిరం.

పీలేరు జూన్ 7మనం న్యూస్:శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీనివాస చారిటబుల్ ట్రస్టీ డాక్టర్ బ్రహ్మారెడ్డి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శశి కుమార్ రెడ్డి ప్రవీణ్ ఆధ్వర్యంలో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ క్యాన్సర్ అవగాహన రక్షణ ఉచిత వైద్య శిబిరంతిరుపతి ప్రముఖ మెడిగో ఆసుపత్రి కి చెందిన గైనకాలజిస్ట్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పై మహిళల్లో సంభవించే వివిధ రకాలక్యాన్సర్ పై సర్వేకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో 125 మంది మహిళలు పాల్గొనగా 45 మందికి ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీమ్, షబ్బీర్ జిలాని, పఠాన్ బాషా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండబోయినపల్లికి చెందిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ అమరనాథరెడ్డి రెడ్డి, డీలర్ సత్యనారాయణ రెడ్డి, రమేష్ బాబు సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగమనేని రమేష్ ను కలిసిన శ్రీకాళహస్తీశ్వర ఆలయ చైర్మన్

శ్రీకాళహస్తి జూన్ 7 మనం న్యూస్ :రాజ్యసభకు జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేష్ ను ప్రకటించిన శుభా సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర ఆలయ చైర్మన్ కొట్టే సాయి అమరావతి లోని వారి స్వగృహం లో వారిని కలసి శుభా కాంక్షలు తెలిపారు వీరితో పాటు శ్రీ కాళహస్తి ఆలయ బోర్డు మెంబర్ పగడాల మురళి కూడా వున్నారు.ఈ సందర్భంగా సాయి కొట్టేగారు "దేశ నిర్మాణంలో భాగస్వామ్యం పార్లమెంటులోని ఎగువ సభలో (రాష్ట్రాల సభలో) కూర్చుని, దేశ సమగ్రతను కాపాడే చట్టాలు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో మీరు కీలక పాత్ర పోషించాలి కేంద్ర ప్రభుత్వంలో మన రాష్ట్రానికి సంబంధించిన హక్కులు, సమస్యలు మరియు అభివృద్ధి ఆకాంక్షలను సమర్థవంతంగా వినిపించడానికి ఇదొక గొప్ప అవకాశం రాజకీయాలకు అతీతంగా, మేధావులు, కళాకారులు, సామాజిక సేవకులు లేదా అనుభవజ్ఞులైన నాయకులు ఈ సభకు ఎంపికవుతారు. కాబట్టి విధానాలపై జరిగే లోతైన చర్చలకు వారు తమ విలువైన సలహాలను అందించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు ,వారి కీ శ్రీ కాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానం చేయడం జరిగింది

## శ్రీకాళహస్తి ముక్కోటి సేవలో పాల్గొన్న కార్నల్ ఎం.జి పళని



శ్రీ కాళహస్తి జూన్ 7మనం న్యూస్ :శ్రీకాళహస్తి ముక్కంటి సేవలో పాల్గొన్న ఇండియన్ ఆర్మీ కర్నల్ .ఎం.జి పలని గారు వారి సతీమణి శైలజ శ్రీకాళహస్తి ఆలయంలో కుటుంబ సమేతంగా రాహు కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు దీంట్లో భాగంగా శ్రీకాళహస్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ అక్షయ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోహన్ నాయుడు మరియు కే జి ఎఫ్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ తిరుపతి కిలారి కేశవులు నాయుడు మరియు అధికారులు వారికి ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం వేద అర్చకులు విష్ణు శర్మ, తదితరులు పాల్గొన్నారు

## నిత్యాన్నదానానికి లక్ష116 రూపాయలు విరాళం



పూతలపట్టు జూన్ 7 మనం న్యూస్ :శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదానకి లక్ష 116 రూపాయలుపాయల చెక్కు దాత చంద్రశేఖర్ నాయుడు దేవస్థాన అధికారులకు అందజేశారు గిరింపేటచిత్తూరు చెందిన కుటుంబ సభ్యులు వ, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## నాంపల్లెలో వైభవంగా అర్జున తపస్సు.



పూతలపట్టు /ఐరాల జూన్ 7 మనం న్యూస్:ఐరాలమండలం నాంపల్లి గ్రామంలో ఆదివారం వైభవంగా అర్జున తపస్సు జరిగింది. అర్జునుడిగా భాస్కర్, పార్వతీగా ధనలక్ష్మి, పరమేశ్వరుడు గా నాయుడు వేషం ధరించి ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వై ఎస్ జగన్ ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే నా లక్ష్యం!

- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి
- ఆయన నియమాకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు



చిన్నగొట్టిగల్లు జూన్ 7మనం న్యూస్:ఈ సారి జరిగే ఎన్నికల్లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చూడాలన్నదే తన లక్ష్యం అని వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి అన్నారు. వైసిపి అధిష్టానం ఆదేశాలు మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రవారిపాలెం మండలం బండకాడపల్లి గ్రామానికి చెందిన కే. కృష్ణమూర్తి నియమితులయ్యారు. ఆదివారం భాకారపేట స్థానిక విలేకరుల సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆశీస్సులతో తనకు ఈ పదవి దక్కినట్లు ఆయన పేర్కొన్నారు. తన నియామకం పట్ల మండల, జిల్లా స్థాయిలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తుండం తో వారికి ఆయన తమ అభినందనలు తెలిపారు.తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానన్నారు . ముఖ్యంగా ఎర్రవారిపాలెం మండలంలోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో వైసీపీ ని అఖండ మెజారిటీ తో గెలిపించి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా నాయకులందరినీ కలుపుకుని, కలిసికట్టుగా పోరాడుతామని కే. కృష్ణమూర్తి ధీమా వ్యక్తం చేశారు.



## కాణిపాకం లో పోటెత్తిన భక్తజనం

పూతలపట్టు కాణిపాకం జూన్ 7 మనం న్యూస్ :శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం నందు దైవ దర్శనం కోసం భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో వచ్చారు సెలవు దినం కావడంతో భక్తులు దర్శనం కోసం క్యూ లైన్ లో రెండు గంటలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది దేవస్థానం వారు భక్తులకు మంచినీళ్లు వంటివి వారికి అందించి ఉపశమనం కలిగించారు

## ముక్కంటి సేవలో పాల్గొన్న కల్నల్ ఎం.జి. పళని



శ్రీకాళహస్తి, జూన్ 07,మనం న్యూస్. ఇండియన్ ఆర్మీ కల్నల్ .ఎం.జి పళ ని వారి సతీమణి శైలజ శ్రీకాళహస్తి ఆలయంలో కుటుంబ సమేతంగా రాహు కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.శ్రీకాళహస్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలేజ్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ అక్షయ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మోహన్ నాయుడు,కే జి ఎఫ్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ తిరుపతి కిలారి కేశవులు నాయుడు, అధికారులు వారికి ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో ఆలయం వేద అర్చకులు విష్ణు శర్మ, తదితరులు పాల్గొన్నారు.



## సివికే క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఫైనల్‌ను ప్రారంభించిన మునిరాజు నాయుడు

శ్రీకాళహస్తి జూన్ 7 మనం న్యూస్:తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని చిలకవారికండ్రిగ గ్రామంలో నిర్వహించిన సివికే క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఫైనల్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా ముగిశాయి.ఈ టోర్నమెంట్‌ను తొట్టంబేడు మండలాధ్యక్షుడు రావెళ్ల మునిరాజనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని అన్నారు.ఫైనల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 10,000, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 5,000 నగదు బహుమతులను మునిరాజు నాయుడు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ కమల్ కుమార్, తొట్టంబేడు సింగిల్ విండో సహకార బ్యాంకు చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, గ్రామస్తులు హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు.

## తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం టిడి జనార్ధన్

- టిడిపి యువ నాయకులు నాగూర్ వలి ప్రశంసలు



మదనపల్లె, జూన్ 7,మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ పార్టీకి మూలస్తంభంగా ఉన్నారని అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై మంగళగిరిలో నిర్వహించిన సమావేశానికి తాను హాజరయ్యానని,అందులో భాగంగా సీనియర్ నాయకులు టిడి జనార్ధన్ ని కలవడం జరిగిందన్నారు.జనార్ధన్ తెలుగుదేశం పార్టీకి దశాబ్దాలుగా విశేష సేవలం దిస్తున్నారన్నారు.ఆయన అనుభవాన్ని పార్టీ బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కగా వినియోగిస్తున్నారన్నారు.ఆయన సమర్థవంతమైన పనితీరు,నిబద్ధతతో జాతీ యస్థాయి ఉపాధ్యక్షులుగా ఎదగడం పార్టీలోని యువతకు ఆదర్శమని కొనియాడారు.కృష్ణాజిల్లా నుండి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు.ఆయన సూచనలు,సలహాలు తన రాజకీయ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.అటువంటి నాయకుల సేవలు పార్టీకి మరింత అవసరమని,సీనియర్లు,జూనియర్ల కలయికతో తెలుగుదేశం పార్టీ జాతీయస్థాయిలో ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.ఇటువంటి క్రమశిక్షణ కలిగిన పార్టీలో తాను పనిచేస్తుండడం గర్వంగా భావిస్తున్నానని నాగూర్ వలి వెల్లడించారు.

## అలరించిన దుర్యోధుని వధ


- - యడంవారిపల్లి మహాభారతం వేడుకల్లో అట్టహాసంగా జరిగిన సమ ఉజ్జీవుల మహాసంగ్రామం



చిన్నగొట్టిగల్లు జూన్ 7 మనం న్యూస్ చిన్నగొట్టిగల్లు మం డలం ,యడంవారిపల్లి 75వ మహా భారతం వజ్రోత్సవ వేడుకలలో ఆదివారం పాండవ మధ్యముడైన భీముడు ,కౌరవసేనుడైన దుర్యోధనుల మధ్య జరిగిన భీకర మహాసంగ్రామం అట్టహాసంగా జరిగింది. అధర్మ మార్గాన్ని ఎంచుకొని మహాభారత యుద్ధానికి కారకుడైన దుర్యోధనుడు, యుద్ధంలో తన సహోదరులుతో సహా కౌరవ సైన్యాన్ని పోగొట్టుకుంటాడు. వీరి అందరిని మరలా బ్రతికించుకోవడం కోసం గంగ మడుగులో దీక్ష బూనిన దుర్యోధనుడిని బలరాముని సహాయంతో పాండవులు చేసిన ప్రయత్నం సఫలమయ్యింది. పాండవులు చేసిన చివరి సంధిలో ఐదు ఊళ్లు అయినా తమకు ఇప్పించాలని కోరడంతో సూది మోపిన అంతస్థలము కూడా చూసి ఇస్తానంటే ఇవ్వనని భీష్మ ప్రతిజ్ఞ చేసిన దుర్యోధనుడుతో ఎట్టకేలకు భీముడు తన గదాయుదాలతో తలపడి సమఉజ్జీవులుగా భీకరమైన పోరుచేశారు.శ్రీకృష్ణని సూచనలు మేరకు భీమసేనుడు తన గాధాయుధంతో,వజ్రకవచదారుడైన దుర్యోధనుని తొడ గూటిని విరిచి చంపిన ఆఖరి ఘట్టం సభను ఆకట్టుకుంది. లక్క గృహంలో పాండవులను చంపాలని చూసిన దుర్యోధనుడు, మాయా జూదం లో పాండవులను ఓడించి నిండు సభలో ద్రౌపదిని అవమానించడం అతని మరణాకి కారణయ్యాయి. ద్రోణాచార్యుని కుమారుడైన అశ్వద్ధామను, పాండవ పుత్రులను చంపిన పాపానికి ప్రాయశ్చితంగా దుర్యోధనుడు దుర్మరణం పాలయ్యాడు.

# స్వర్ణ ముఖి నాదీతీరంలో భక్తులను అనుగ్రహిస్తున్న దత్తత్రేయ ఆలయం

- ఉభయ చిత్తూరు జిల్లాలో ప్రధమ దత్తాత్రేయ దేవాలయం
- భక్తుల కోర్కెలను నెరవేరుస్తున్న దత్తాత్రేయ స్వామి
- ఆలయ ధర్మకర్త విశ్రాంత ప్రొఫెసర్ కందమూరు శేషయ్య






తిరుపతి జూన్ 6 మనం న్యూస్: ఉభయ చిత్తూరు జిల్లాలో ఆది గురువు అవతార పురుషుడు శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయం ఇక్కడ నిర్మించడం విశేషం. ఈ ఆలయం తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు సమీపంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయం ఫిబ్రవరి మూడో తారీఖున నిర్మించబడింది.. ఆనాటి నుంచి నేటి వరకు ఆలయంలో నిత్య హోమాలు పూజలు విశేష కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుగుతున్నాయి. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మించబడి మధ్యభాగమున దత్తాత్రేయుని విగ్రహం ప్రతిష్టాత్మకబడినది. ఈ విగ్రహం సాక్షాత్తు దత్తాత్రేయుని స్వరూపంగా దివ్య మాన ప్రకాశంతో నలుపు రాయితీతో మహాబలిపురంలోని దామోదరం అనే సెల్పి తయారు చేశాడు. భక్తులు సర్వాంగ సుందరుడైన దత్తాత్రేయుని నిజరూప దర్శనం చేసుకుని తరిస్తున్నారు ఈ ఆలయం స్వర్ణముఖి నది తీరాన వెలసి ఉండడంతో ఎంతో చారిత్రక ప్రాముఖ్యతను కూడా సంతరించుకుంది. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరుడు తిరుమలలో భోగమూర్తిగా భక్తులను రంజింపజేస్తూ ఆశీస్సులు అందిస్తున్నాడు. అదే తరహాలో తిరుచానూరులోని దత్తాత్రేయుడు యోగమూర్తిగా అభయ హస్తప్రదానుడై భక్తుల కోర్కెలను ఏరియెట్టుతూ వారిలో ఆధ్యాత్మిక భక్తి భావనలను నింపుతున్నాడు. ప్రధాన గోపురానికి నాలుగు వైపులా వినాయకుడు సుబ్రమణ్య స్వామి దక్షిణామూర్తి శ్రీమహావిష్ణువు బ్రహ్మ దుర్గాదేవి తదితరుల ఉప విగ్రహాలు కూడా ఏర్పాటు చేశారు. ప్రధాని గోపురం పూర్తిగా తెల్లని గ్రానైట్ రాయితో నిర్మించబడి తొందర శోభితంగా చూపులను ఇట్టే ఆకట్టుకుంటుంది ఇక్కడే ఎదురుగా గోశాలను నిర్మించారు గోచాలను ఆవు దూడ నిత్యం దేవునికి ఎదురుగా ఆయన సేవిస్తూ ఉంటుంది అలాగే త్వరలో నవగ్రహాల ప్రతిష్టాపన నిర్మాణం ఉన్నట్టు ఆలయ ధర్మకర్త కందుమూరు శేషయ్య తెలిపారు

### నందమూరి శేషయ్య వివరాలు

కందుమూరి శేషయ్య నెల్లూరు జిల్లాలోని నార్త్ మోపూరు గ్రామానికి చెందినవాడు. నాగరత్నం మీనాక్షమ్ములకు జన్మించిన ముద్దుల సంతానం శేషయ్య ఇక్కడ తాతగారైన నందమూరి రామలింగయ్య గొప్ప దైవ భక్తుడు ఆయన ఈ గ్రామంలో శివాలయం సీతారాముల ఆలయం ఆంజనేయస్వామి ఆలయాలను నిర్మించాడు ఇక్కడ సాయిబాబా ఆలయం ఇతర ఉపాధ్యాయులను కూడా నిర్మించాడు. చదువు సంధ్యలు తిరుపతిలోని సాగాయి. అటుపై శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా రీడర్గా పదవులకే పట్టి ప్రస్తుతం 25 సంవత్సరాలుగా రిటైర్డ్ జీవితాన్ని గడుపుతున్నారు. ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు తో పాటు భగవద్గీత తదితర లక్షణాలు చేసి ఉన్నారు. తనకు మొదటి నుంచి నవగ్రహాలను ప్రతిష్టాపన చేయాలని సంకల్పం ఉండేదని అయితే ఉన్నఫలంగా ఆ దత్తాత్రేయుడు నాచే ఈ దత్త మందిరాన్ని నిర్మింప చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు.

### ఆలయంలో పూజలు వివరాలు

ఈ ఆలయంలో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు భక్తుల సౌకర్యార్థం ఆలయం తెరిచి వంచబడుతుందని. తెలిపారు. పండుగ పర్వదినాలలోనూ విశేష రోజులలో ఇక్కడ విశేష కార్యక్రమాలు దత్తాత్రేయుని సన్నిధిలో జరుగుతాయని తెలిపారు నిత్యం ఈ ఆలయంలో హోమాగ్ని నిర్వహించబడుతుందని భక్తులు స్వయంగా వచ్చి పాల్గొనవచ్చునని తెలిపారు ఉదయం సాయంత్రం రెండు పూటలా తీర్థప్రసాదాలను ఇతరులను జరుగుతుందన్నారు. తిరుపతిలో చదువుకొని ఇక్కడే ఉద్యోగ నిర్వహణ బాధితులు నిర్వహించి విశ్రాంతి జీవితం గడుపుతున్న తనకు ఈ తిరుచానూరు తిరుచానూరు కు ఏదైనా మంచి పని చేయాలని సంకల్పంతో ఈ ఆలయం నిర్మించడం జరిగిందని ఆయన తన మనసులోని మాటను తెలిపారు. త్వరలో అనగా దేవి ఆలయాన్ని కూడా నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు ధ్యాన మందిరం అలాగే ఫంక్షన్ హాలు కూడా నిర్మించినట్లు తెలిపారు. నమ్మినవారికి కొండంత లబ్ధిని చేకూర్చే ఘనత పక్క దత్తాత్రేయునికే ఉందని తెలిపారు. ఈ మందిరానికి భక్తులు విశేషంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తమ కోరికలను నెరవేర్చుకోవాలని ఆయన భక్తులను కోరారు

### త్వరలో నవగ్రహాల ప్రతిష్టాపన

దత్తాత్రేయ స్వామి ఆలయ ముందు ప్రాంగణంలో త్వరలో నవగ్రహాలను విశిష్టాపించనున్నట్లు బాలయ్య ధర్మకర్త శేషయ్య పేర్కొన్నారు.

# ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- పక్కాగా బందోబస్తు నిర్వహణ – జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు




తిరుపతి, జూన్ 07, మనం న్యూస్: ఈ నెల 09 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మరియు ఈ నెల 09 వ తేది నుండి 11 వ తేది వరకు 3 రోజులు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.


ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు లతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 09 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మరియు ఈ నెల 09 వ తేది నుండి 11 వ తేది వరకు 3 రోజులు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ప్రముఖుల పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, పర్యటనల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజిన్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబంధనల మేరకు పరీక్షించాలని ఆదేశించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలని తెలిపారు.

ప్రముఖులకు భోజన, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఎయిర్‌పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ అంశాలు, కేటాయించిన విధుల్లో అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని డీఎస్‌ఓను సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి వెంకట రాముడు, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, వెంకట రావు, నాగభూషణ రావు, వెంకటరాముడు, తిరుపతి,శ్రీకాళహస్తి ఆర్‌డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఐఎస్‌ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, ఐబీ అధికారి శిరీషా, డీఎస్పీలు రామకృష్ణాచారి, చంద్రశేఖర్, భక్తవత్సలం, రామకృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు, అంకారావు, వెంకటనారాయణ, డీఎఫ్‌ఓ రమణయ్య, ఇంటెజెన్సీ అధికారి నాగబాబు, ఆర్టీఓ మురళీమోహన్, డీఎస్‌ఓ రాజు, డీఎంహెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ,రాజా నాయక్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు,డీఐపీఆర్‌ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట తహశీల్దార్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ~~ఘనంగా నీలకుంటగంగమ్మ జాతర మహోత్సవం.~~

- 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన
- వైఎస్ఆర్సిపి 27వ డివిజన్
- అధ్యక్షులు ఎస్ రమేష్




పలమనేరు మనం న్యూస్ జూన్ 7: పలమనేరు పట్టణం లోగల 27వ వార్డు పరిధిలో గల నీ లకుంట డివిజన్ పరిధి నందు గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. జాతరకు సంబంధించిన నిర్వాహకులు రమేష్ బాబు ఆధ్వర్యంలో సుమారు ఐదు వందల మందికి అన్నదాత కార్యక్రమము ఆదివారం నిర్వహించారు. ఇందుకు సంబంధించి అమ్మవారి జాతర కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించిన నిర్వాహకులు ఎస్ రమేష్ బాబు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో శనివారం శిరస్సు కార్యక్రమం నిర్వహించి ఆదివారము రాత్రి జల్ది నిర్వహిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు, అమ్మవారిని దర్శించుకుని నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విశేష పూజ ఫలాలు అందుకున్నారు. ఇది ఇలా ఉండగా శనివారం రాత్రి నుంచి జరిగిన అమ్మవారి పూజ కైంకర్యాలకు విశేష భక్తులు హాజరవ్వడం, తోపాటు వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రం నుంచి విచ్చేసిన వివిధ భక్తి భజన కార్యక్రమాలకు మంత్రముగ్ధులయ్యారు,ప్రతి ఏటా నిర్వహించే అమ్మవారి జాతర నందు 27వ డివిజన్ పరిధిలో గల ప్రజలు పాల్గొని అలాగే పలమనేరు పట్టణ ప్రజలు కూడా పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పొందడం తమకు ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ప్రజలు సుఖశాంతులతో అనునిత్యం

వర్ధిల్లుతూ అమ్మవారి సేవలకు దాసోహం వహిస్తూ

మరిన్ని సేవ్ కార్యక్రమాలు నిర్వహించేలా మమ్మలను దీవించే విధంగా పట్టణ ప్రజలకు నీలకుంట గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేవిధంగా దీవించాలని కోరుకున్నామని తెలిపారు.

## సాంప్రదాయ పూజలతో పాలేటమ్మ తిరుణాల ప్రారంభం



సోమల జూన్07 ఆంధ్ర మనం న్యూస్ "కందూరు పాలేటమ్మ జాతర సాంప్రదాయ పూజలతో ఆదివారం ప్రారంభమైనది. సోమల మండలం కందూరు గ్రామంలో నిర్వహిస్తున్న పాలేటమ్మ జాతరలో భాగంగా పోతురాజు పాలేటమ్మ ఆదివారం వీధులలో అశ్వ వాహనంపై విహరించారు. అనంతరం గ్రామ సమీపంలోని ఆలయంలో అమ్మవారు ఆసీనులైయ్యారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం అమ్మవారికి టెంకాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించారు. ఆలయం వద్ద పొంగుపాలు పూజలు నిర్వహించారు. రాత్రి జాగారం కొరకు ఆలయం వద్ద భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే చాందిని బళ్లు ఊరేగింపుకు సర్వం సిద్ధం చేశారు. ఆలయం మరియు పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు.

## బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం.

శ్రీకాళహస్తి, జూన్ 07,మనం న్యూస్. శ్రీకాళహస్తి లో స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మారకార్థం శ్రీకాళహస్తి మండలి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్' ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమం లో పాల్గొన్న బొజ్జల బృందమ్మ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు. క్రీడా సంబరాన్ని అద్భుతంగా నిర్వహించిన ఆర్గనైజర్లకు, సహకరించిన కూటమి నాయకులకు క్రీడాభిమానులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.




## వరదయ్యపాలెంలో ఘనంగా ముగిసిన తెలుగుదేశం పార్టీ "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR" వర్క్‌షాప

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ ఆదివారం నాడు అత్యంత విజయవంతంగా ముగిసింది.సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలంలో గల *KBG కళ్యాణ మండపంలో *07-06-2026 ఆదివారం ఉదయం 9:30 గంటల నుండి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ ప్రతిష్టాత్మక వర్క్‌షాప్ సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ *శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి గారి*ఆధ్వర్యంలో, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ మల్లిశెట్టి వెంకటేశ్వరులు, నియోజకవర్గంలోని ఏడు మండలాల అధ్యక్షుల సమక్షంలో అత్యంత క్రమశిక్షణతో నిర్వహించబడింది. ఓటర్ల ...

## పేదల కోసం తపించే డాక్టర్ మునుస్వామి లేని లోటు తీరనిది: నరసింహ యాదవ్



తిరుపతి జూన్ 7మనం న్యూస్: పేద ప్రజల ఆశాజ్యోతి పేదల కోసం తపించే డాక్టర్ మునస్వామి లేని లోటు తీరని యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.సిమ్స్ లో పేద ప్రజల దేవుడిగా భావించే డాక్టర్ మునుస్వామి ప్రమాదవశాస్తూ మరణించాడు అంటే నమ్మశక్యంగా లేదని నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం ఉదయ్ ఇంటర్నేషనల్ హోటల్ సంతాప సభను వాసుదేవా యాదవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గంగరాజు యాదవ్ అధ్యక్షతన సభ ప్రారంభమైనది. గంగరాజు మాట్లాడుతూ పిలిస్తే పలికే దేవుడు డాక్టర్ మునుసామన్నారు. తిరుపతి నగర మాజీ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మునస్వామి యాదవ్ పేదల డాక్టర్ గా గుర్తింపు పొందాడు అంటే అతని సేవలు ఆ విధంగా ఉంటాయని గుర్తు చేశారు. సిమ్స్ కు వైద్యం కోసం ఎవరు వెళ్లిన గురుతువచ్చే డాక్టర్ మునస్వామి అన్నారు.రిటైర్డ్ అయిపోయిన అతను సేవలను గుర్తించి టీటీడీ తిరిగి అదే స్థాయిలో అతని సేవలు పొందిందారన్నారు. ప్రారంభో ఉపన్యాసం వెంకట రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ మునస్వామి ఫోన్ చేస్తే పలికే దేవుడని ఎంతోమందికి తాను ఫోన్ చేసి హాస్పటల్లో చేర్పించిన సందర్భాలు ఉన్నాయని,వాళ్లందరూ క్షేమముగా తిరిగి ఇంటికి వెళ్ళారని, ఇలాంటి డాక్టర్ ను తాను ఇక చూడలేనని ఆయన అన్నారు. డాక్టర్ వృత్తికి వన్నెతెచ్చిన గొప్ప డాక్టర్ అని ఆయన అన్నారు.అన్నా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల సంజీవిని డాక్టర్ మునసాగుగా గుర్తింపు పొందారున్నారు. ఎంతోమంది పేదలకు వైద్య పరంగా సేవలందించారని అన్నారు.అశోక్ ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ మునుస్వామి ఎందరికో ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయన స్ఫూర్తిగా తీసుకొని చిత్తూరు జిల్లాలో యాదవులకు ఎంతో కొంత సహాయపడ్డామన్నారు. బాలసుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ తిరుపతిలో వాసుదేవా యాదవ్ సంఘాన్ని ఏర్పాటు చేసి తద్వారా యాదవుల కోసం యాదవ భవనం ఉండాలని ఉద్దేశంతో తిరుపత యాదవ భవన్ నిర్మిస్తున్నారని అన్నారు ఈకార్యక్రమంలో కట్ట జయరామ్ యాదవ్ ఉల్లిపాయల ముని మేఘనాథం, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్,చింతాబరణి యాదవ్ ,జల్లి తులసి యాదవ్,అన్వర్ భాష తదితరులు ప్రసంగించారు.ఈకార్యక్రంలో

ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గోపికృష్ణ,రాజ్యలక్ష్మి,టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి,దంపుర్ భాస్కర్ యాదవ్, బిడ్డల కృష్ణ యాదవ్, అన్నా అనిత యాదవ్,వెంకట పుష్పావతి యాదవ్ సిపిఐ పార్టీ నుండి మురళి,పెంచులయ్య అశోక్ సామ్రాట్ యాదవ్, సురేష్ ,బాల గుర్రప్ప ,రిటైర్డ్ డిఎస్పి నంజండప్ప న కిషోర్ యాదవ్,అరిగిల రామచంద్రయ్య,పానేటి చెంగల్రాయులుయాదవ్, పాల్గొని డాక్టర్ మునస్వామికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నిరంతరం పేదల కోసం తపించిన మునుస్వామి కోసం కుల మత జాతి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరి కోసం పనిచేసిన డాక్టర్ గా వారు ప్రశంసించారు డాక్టర్ ఇంటి పేరు కారనీ అందుకు తగ్గట్టుగానే కారణజన్ముడని మునుస్వామి కాదు మన స్వామి అనిప్రతి ఒక్కరు కొనియాడిన సందర్భం వాట్సాప్ సందేశం చూసి అనేకమంది విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు వాసుదేవ యాదవ్ సంఘం తరఫున ఒక యాదవ భవనాన్ని నిర్మించాలని అందుకు వారు వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నారు వారు తలపెట్టిన యాదవ్ భవన్ నిర్మాణాన్ని పూర్తిచేసి వారి ఆత్మకు శాంతి కలిగే విధంగా సహకరిస్తామని ప్రతి ఒక్కరు తెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వాసుదేవ యాదవ్ సేవా సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## కమలమ్మ కు నివాళులు అర్పించిన బియ్యపు వాణి.



శ్రీకాళహస్తి రూరల్,జూన్ 07,మనం న్యూస్. మండలంలోని తొండమనాడు గ్రామానికి చెందిన సింహపురి ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ బత్తి రెడ్డి సతీమణి కమలమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి వారి కర్మ క్రియల్లో పాల్గొని చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో వేణు రెడ్డి, సుబ్రహ్మణ్యం, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.